
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 41.3, కనిష్ఠం 24.4
ఆదిలాబాద్ జిల్లా వార్తలు



- ఈయేడు వేసవి ప్రారంభంలోనే మొదలైన ఎండల తీవ్రత
- జిల్లాపై కొనసాగుతున్న తీవ్ర వడగాలుల ప్రభావం
- రోజురోజుకూ పెరిగిపోతున్న పగటి ఉష్ణోగ్రతలు
- ఇప్పటి వరకు అత్యధికంగా అర్లి(టి)లో 43 డిగ్రీల పగటి ఉష్ణోగ్రత నమోదు
- ముున్ముందు మరింత పెరిగే అవకాశం!!
- వడదెబ్బకు ముందుచూపే మందు అంటున్న నిపుణులు
- ప్రజలకు అవగాహన కల్పించని సంబంధిత శాఖ అధికారులు
- అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరికలు
- జిల్లావ్యాప్తంగా 40డిగ్రీలకు పైగానే నమోదవుతున్న ఉష్ణోగ్రతలు

# దంచి కొడుతున్న.. ఎండలు!

ఆదిలాబాద్, ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈయేడు వేసవి ప్రారంభంలోనే మాడుపగిలే ఎండలు దంచి కొడుతున్నాయి. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే ముున్ముందు ఎండల తీవ్రత ఎలా ఉంటుందోనని ప్రజలు బెంబెలెత్తి పోతున్నారు. అయితే, ముందుచూపుతోనే వడదెబ్బకు చెక్ పెట్టవచ్చునని వైద్యులు చెబుతున్నారు. జిల్లాపై సాధారణంగా అన్ని కాలాలు అధికంగానే ప్రభావం చూపుతాయి. వర్షాకాలం వరదల ఉధృతి, శీతాకాలంలో ఎముకలు కొరికే చలి, వేసవిలో మండిపోయే ఎండలు జిల్లా ప్రజలను అతలాకుతలం చేస్తాయి. అయితే గత పక్షంలో రోజులుగా జిల్లా వాతావరణంలో భారీ మార్పులు చేర్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం జిల్లాలో 40 డిగ్రీలకు పైగా పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. జిల్లాలో అత్యధికంగా భీంపూర్ మండలం అర్లి(టి)లో 43 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదు కావడం గమనార్హం. శీతకాలంలోనూ ఇక్కడ కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. అంతేకాకుండా జిల్లాలోని పలు మండలాల్లో 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

### జనంపై వడదెబ్బ ప్రభావం

ప్రతియేటా వడదెబ్బ బారీన పడి ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. అసలు వేసవి ప్రారంభానికి ముందే ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి వడదెబ్బ భారీన పడితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అధికారులు అవగాహన కల్పించాల్సి ఉంది. కానీ ఈ దిశగా చర్యలు చేపట్టినట్లే కనిపించడం లేదు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా జిల్లా అధికారుల తీరు మారిందన్న ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా గ్రామాల్లో ఉపాధి కూలీలు, రైతులు, దినసరి కూలీలు వడదెబ్బ బారీన పడే ప్రమాదం కనిపిస్తుంది. ఇప్పటికే కొంతమంది అస్వస్థతకు గురైన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇకనైనా అధికారులు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.



- జిల్లాకేంద్రంలో ఎండ తీవ్రతకు నిర్మానుష్యంగా మారిన తెలంగాణ చౌక్
- ఎండ తీ వ్రతకు ముఖానికి స్కార్ఫ్ ధరించి వెళ్తున్న మహిళ

### వడదెబ్బ గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- నిత్యం ఎక్కువగా మంచి నీటిని తీసుకోవాలి.
- ఉప్పు ద్రవణం ఉండేలా జాగ్రత్త పడి మజ్జిగా, గ్లూకోజ్ లాంటి ద్రవణాలను తీసుకుంటూ ఉండాలి.
- వడదెబ్బ బారీన పడిన వారిని చల్లని ప్రదేశానికి చేర్చి నీటితో తడిపిన గుడ్డతో శరీరాన్ని తుడవాలి.
- ప్రథమ చికిత్సతో ఆశించిన ఫలితం కనిపించకపోతే దగ్గరలో ఉన్న సంబంధిత వైద్యున్ని సంప్రదించాలి.
- తలకు టోపీ, రూమాలు తప్పనిసరిగా ధరించి బయటకు వెళ్లాలి.
- వేసవిలో నల్లని దుస్తులకు దూరంగా ఉండి తెల్లని లేత రంగు దుస్తులనే ధరించాలి.
- ఎండ సమయంలో రైతులు, కూలీలు మధ్యాహ్నా విరామం తప్పనిసరిగా తీసుకోవాలి.
- మహిళలు, చిన్నపిల్లలు తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు సహాయంతో వెళ్లాలి.

### ఎండ తీవ్రతను గుర్తించడం ఇలా..

పెరిగిపోతున్న ఎండల తీవ్రతకు వడదెబ్బ బారీన పడితే గుర్తించడం తేలికగానే తెలిసిపోతుంది. శరీరంలో ఎల్లప్పుడు ఐదు లీటర్ల మేర నీటి శాతం ఉండాలి. అన్ని జీవక్రీయలకు ఇది ఎంతో ప్రధానమని వైద్యులు చెబుతున్నారు. శరీర ఉష్ణోగ్రతలు 37డిగ్రీలకు మించినప్పుడు శరీరం ఎండ ప్రభావానికి లోనైనట్లు గుర్తించవచ్చు. ఎండలో పని చేసినప్పుడు విపరీతమైన చెమట బయటకు రావడం కనిపిస్తుంది. ఫలితంగా తలనొప్పి, తల తిరగడం, తీవ్రమైన జ్వరం రావడం, వాంతులు, విరేచనాలు కావడం, అపస్మారకస్థితిలోకి వెళ్లి పోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని వైద్యులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా ఇలాంటి పరిస్థితుల్లోనే వడదెబ్బ బారీన పడినట్లు గుర్తించి.. తగిన చికిత్సలు అందించి, జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదం బారీ నుంచి బయటపడే అవకాశం ఉందంటున్నారు. ప్రథమ చికిత్స అనంతరం.. ఏదైనా ఇబ్బందిగా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

### ప్రజలకు అవగాహన కరువు

వేసవి పరిస్థితులను తట్టుకునే విధంగా అధికారులు ముందస్తుగా ప్రజల్లో అవగాహన కల్పించాల్సి ఉంటుంది. కానీ వేసవికాలం ప్రారంభమై రెండు మాసాలు గడుస్తున్నా.. జిల్లాలో ఎక్కడ అవగాహన కార్యక్రమాలను నిర్వహించిన దాఖలాలు కనిపించడం లేదు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. అలాగే ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో సరైన సౌకర్యాలను కల్పించి అవగాహన కల్పించేలా కార్యక్రమాలను చేపట్టాలి. వేసవి పరిస్థితులకు అనుగుణంగా వైద్య సిబ్బందిని అప్రమత్తం చేస్తూ.. అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలి. కానీ జిల్లా అధికారులు సమ్మర్‌యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేస్తున్నా.. క్షేత్ర స్థాయిలో అమలు చేయడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇకనైనా జిల్లా అధికారులు అప్రమత్తమైతేనే ఆపదలు దూరమవుతాయన్న వాదనలు వినిపిస్తున్నాయి.

### సంబంధిత శాఖల అధికారులను అప్రమత్తం చేశాం

**: నరేందర్ రాథోడ్, డీఎంహెచ్‌వో, ఆదిలాబాద్**



వేసవి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులను అప్రమత్తం చేశాం. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. గ్రామస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆశా వర్కర్లతో సమావేశాలను ఏర్పాటు చేశాం. ప్రతీ ఆశా వర్కర్‌కు 200 ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయడం జరిగింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నా సమయంలో బయటకు వెళ్లవద్దు. రైతులు, కూలీలు ఉదయం 11గంటల లోపే పనులను ముగించుకోవాలి. మండల స్థాయిలో వైద్యాధికారులు, ఎంపీడీవోలను అప్రమత్తం చేయడం జరిగింది.

## సంక్షిప్త సమాచారం



మాట్లాడుతున్న ఎంపీడీవో లక్ష్మణ్

### తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి : ఎంపీడీవో

ఇచ్చోడ, ఏప్రిల్ 3: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీడీవో లక్ష్మణ్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితుల కారణంగా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నెలకొందన్నారు. ప్రజలకు ప్రత్యామ్నాయ తాగునీరు అందించాలని సూచించారు. మారుమూల గిరిజన గ్రామాలపై ప్రత్యేకదృష్టి సారించి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలన్నారు. ఇంటిపన్నులు వంద శాతం వసూలు చేయాలన్నారు. పారిశుధ్య పనులు అన్ని గ్రామాల్లో చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సాయిప్రసాద్, ఏపీవో నరేందర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలకు పరామర్శ

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 3: మండలంలోని పలు బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ బుధవారం పరామర్శించారు. మండల కేంద్రంలోని మిలింద్ నగర్ కాలనీకి చెందిన ఎంపీటీసీ గిత్తే ఆశాబాయి భర్త ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మండలంలోని లాల్ టెక్డి గ్రామవాసి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గణేష్ రాథోడ్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట పార్టీ మండల అధ్యక్షుడు ముఖాడే ఉత్తం, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు తులసీరామ్, తదితరులు ఉన్నారు.

# సమన్వయంతో పనులను పూర్తి చేయాలి

- టెలీకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజార్షిషా



ఆదిలాబాద్ అర్బన్ ఏప్రిల్ 3: ఈనెల 4, 5వ తేదీల్లో పాఠశాలల్లోని 5 రకాల పనులకు సంబంధించి వాటి పనుల అంచనాలను సంబంధిత ఇంజనీర్స్, హెడ్ మాస్టర్, వీవోల సమన్వయంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షిషా ఆదేశించారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో మండలస్థాయి అధికారులతో బుధవారం నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లా డారు. ఈనెల 6న మండల స్థాయిలో ఎంపీడీఓ, ఎంపీవో, ఎంఈవో, ఏపీఎం, ఏఏపీసీ చైర్మన్ (వీఓ లీడర్స్) హెచ్‌లతో వర్క్‌షాప్ నిర్వహించి నివేదికను సమర్పించాలని సీఈఓను ఆదేశించారు. అంచనాల నివేదిక డీఆర్డీవో ద్వారా పంపాలని, పాఠశాలల వారీగా వివరాలు సేకరించి అంచనాలను తయారు చేసి నివేదిక సమర్పించి, విద్యుత్, తాగునీరుకి సంబంధించి అడ్వాన్సుగా ఏఏపీసీ(అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్) ద్వారా తీర్మానాలు పంపితే అడ్వాన్సు ఇవ్వడం జరుగుతుందని, ఈ పనులన్ని జూన్ 10 లోగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా తాగునీటి ఎద్దడి కొసం సమ్మర్‌ప్లాన్ తయారు చేయాలని, దీనికి సంబంధించి ప్రత్యేక అధికారిగా ఐటీడీఏ పీవో ఖుస్బుగుప్తాను నియమించడం జరిగిందని, మండలం, మున్సిపాలిటిలో ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, గ్రామ పంచాయతీ అధికారులు వారికి సంబంధించిన గ్రామాలను తేదీల వారీగా ఒక్కొక్క గ్రామానికి వెళ్లి తాగునీటి సమస్యని పరిష్కరించాలని వారికికేటాయించిన గ్రామాలను తప్పనిసరిగా వారానికి మూడుసార్లు పర్యవేక్షించాలన్నారు. గ్రామాలలో ఎవరైనా సంబంధిత అధికారులు పని చేయడం లేదని తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. సమస్యలు ఉన్న హ్యాబిటేషన్‌లో వాటర్‌కు సంబంధించి మిషన్ భగీరథ వాటర్, బోర్‌వెల్, చేతిపంపు తదితర వాటి అంచనాల నివేదికను సమర్పించాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని, మోటర్ ద్వారా నీటిని సరఫరా చేయాలని ఏదైనా మంజూరుకు సంబంధించి అంచనాలు తయారు చేసి పంపాలని, గ్రామాల్లో ప్రజలు ఎవరు కూడా బావి దగ్గరకు వెళ్లి నీరు తీసుకోకూడదని ట్యాంకర్ల ద్వారా ఇంటింటికీ నీరు సరఫరా చేయాలని దిశా నిర్దేశం చేశారు.

# అత్యంత ఉన్నతమైన సౌకర్యాలతో శిక్షణ

- పోలీసు శిక్షణ కేంద్రంలో జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం



ఆదిలాబాద్ అర్బన్, ఏప్రిల్ 3: ట్రైనింగ్‌లో క్రమశిక్షణ తప్పని సరి జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం అన్నారు. బుధవారం స్థానిక పోలీసు శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న 225 మంది శిక్షన కానిస్టేబుళ్ల పరిచయ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ స్వీకరిస్తున్న స్టైపండరీ కానిస్టేబుళ్లను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని శిక్షణ కేంద్రాల్లో ఒకే రకమైన శిక్షణ అందిస్తుందని, తెలంగాణ ప్రభుత్వం ద్వారా అత్యంత ఉన్నతమైన సౌకర్యాలను కల్పిస్తూ శిక్షణను అందించడం జరుగుతుందని తెలిపారు. 9 నెలల పాటు జరిగే ఈ శిక్షణలో ఇండోర్ ఔట్‌డోర్ విభాగాలను శిక్షణను అందిస్తారని, శిక్షణలో భాగంగా ఫిజికల్ ట్రైనింగ్, స్క్వాడ్‌డ్రిల్, ఆమ్స్‌డ్రిల్, లాటి డ్రిల్, వెపన్ ట్రైనింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్, ఫైరింగ్ ప్రాక్టిస్, యోగా, అదే విధంగా సీఆర్‌పీసీ, ఐపీసీ, ఇన్వెస్టిగేషన్, నేరస్థులు ఉపయోగిస్తున్న నూతన పద్ధతులను నేర్పించడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో పోలీసులకు ఉన్నత స్థానం కలిగి ఉందని దాన్ని ఎల్లవేళలా కాపాడుతు ఉండాలని, ఉద్యోగం నిర్వహించేటప్పుడు ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ తప్పని సరి అని సూచించారు. ప్రస్తుతం శిక్షణ తీసుకుంటున్న కానిస్టేబుళ్లకు రూ.13500 స్టైపండ్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు, ఆర్థిక నేరగాళ్లు, సంఘ విద్రోహ శక్తులు, వివిధ రకాలైన నేరగాలతో ఉద్యోగం నిర్వహించవల్సి వస్తుందని దీనికి ధీటుగా శారీరకంగా, మానసికంగా ధృడంగా తయార వ్వాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సి.సమైజన్ రావు, డీఎస్పీ బి.ప్రకాష్, సీఐ ఎన్ఎస్ ప్రసాద్, ఆర్ఐ డి.కార్తిక్, ఎస్సైలు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న శిక్షణ కానిస్టేబుళ్లు (ఇన్‌సెట్ మాట్లాడుతున్న ఎస్పీ)



ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

### వడూర్‌లో ఉపాధి పనుల పరిశీలన

నేరడిగొండ, ఏప్రిల్ 3: రైతులకు ఉపయోగపడే పనులను ఉపాధి కూలీల ద్వారా చేపడుతున్నట్లు ఎంపీడీవో రాజ్‌వీర్ అన్నారు. బుధవారం మండలంలోని వడూర్ గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అడిగిన వారందరికీ పనులు కల్పించాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం వేలల్లో పనులు చేయాలన్నారు. అలాగే వడదెబ్బకు గురికాకుండా టీఏ, ఎఫ్ఏలు పని ప్రదేశంలో నీడ, నీరు ప్రథమ చికిత్స అందుబాటులో ఉంచాలన్నారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డి, ఎఫ్, టీఏలు ఉన్నారు.

### రాంజీగోండు వర్ధంతిని జయప్రదం చేయాలి : ఉమ్మడి జిల్లా చైర్మన్

ఉట్నూర్, ఏప్రిల్ 3: ఈనెల 9న ఆదివాసీల మొదటి అమరవీరుడు రాంజీగోండు వర్ధంతిని విజయవంతం చేయాలని రాంజీగోండు ఆశయ సాధన సమితి ఉమ్మడి జిల్లా చైర్మన్ మరసుకోల తిరుపతి అన్నారు. బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని రాంజీగోండు భవనంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసుల హక్కుల సాధన కోసం బ్రిటీష్ సైన్యాన్నికి వ్యతిరేకంగా పోరాడిన ఆదివాసీ వీరుడు రాంజీగోండు అని అన్నారు. ఆదివాసీలతో సైన్యం ఏర్పాటు చేసి రోహిల్లా తిరుగుబాటు చేశారని, రామ్‌జీ గోండును పట్టుకుని బ్రిటీష్ సైన్యం కిరాతకంగా రాంజీగోండుతో సహా వెయ్యి మందిని ఉరి తీసింది ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇంతటి చరిత్ర కలిగిన ఆదివాసీ అమరవీరుని చరిత్రను పాలకులు విస్మరించారని విచారం వ్యక్తం చేశారు. జలియన్ వాలబాగ్ దురాగతానికి ముందే జరిగిన రాంజీగోండు చరిత్రను ప్రభుత్వాలు మరిచి పోతున్నాయన్నారు. అందుకే రాంజీగోండు చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలని కోరారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్ పైన రాంజీగోండు విగ్రహాన్ని ఏర్పాటు చేసి రాంజీగోండు వర్ధంతిని సభను అధికారికంగా ప్రభుత్వం నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఉట్నూర్ మండలం రాంజీగోండు నగర్‌లో ఈనెల 9న నిర్వహించే రాంజీగోండు 163 వర్ధంతి సభకు అన్నివర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాజ్‌గోండు సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పెందూరు ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి మంగం విషంరావు, రాయిసెంటర్ సార్‌మేడి సలాందేవ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

### 'అధికారికంగా నిర్వహించాలి'

ఆదిలాబాద్ అర్బన్, ఏప్రిల్ 3: ఆదివాసీ ఉద్యమవీరుడు క్రాంతివీర్ రాంజీగోండు జయంతి, వర్ధంతి కార్యక్రమాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని హీరాసుఖ జాగృతి సమితి జిల్లా అధ్యక్షుడు రామ్‌కిషన్ డిమాండ్ చేశారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 9న రాంజీగోండు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతీఒక్కరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### రంజాన్ వేళలు

| గురువారం | శుక్రవారం |
|---|---|
| ఇఫ్తార్ సా.6.34 | సహర్ ఉ.4.46 |



రంజాన్ మాసం సహనానికి నిదర్శనం.. సహనానికి ప్రతిఫలం స్వర్గం.



# ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన

తలమడుగు, ఏప్రిల్ 3: మండలంలోని సాయిలింగి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ మాట్లాడుతూ గ్రామస్థుల సహకారంతో నూతన ఆలయం నిర్మించి విగ్రహ ప్రతిష్ఠాపన చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రతీఒక్కరు ఆధ్యాత్మిక మార్గంలో నడుచుకోవాలని సూచించారు. సాయిలింగి గ్రామం ఆధ్యాత్మిక మార్గంలో నడుచుకోవాలని సూచించారు. సాయిలింగి గ్రామం ఆధ్యాత్మిక మార్గంలో జిల్లాకే ఆదర్శంగా నిలిచిందన్నారు. గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పరుస్తున్న దెబ్బడిఅశోక్‌ను ఆయన అభినందించారు. గుడి బడి తడి ఒడి నినాదంతో గ్రామం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధి కోసం అన్నివిధంగా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో వృద్ధాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు దెబ్బడి అశోక్, మండల కన్వీనర్ తోట వెంకటేశ్, మాజీ సర్పంచ్‌లు జంగాల పోచన్న, దేవర, పోచన్న, తోట ప్రమోద్, తోట అశోక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అభిరామిరెడ్డి, కిరణ్‌కుమార్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



సాయిలింగిలో నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

SHATTERING RECORDS అట్లుంటది మనతోని **నేడే** చూడండి





**దేవి** 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

| | |
|---|---|
| SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30 |
| SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00 | SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30 |
| శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజిగిరి 11.15,2.30,6.15,9.30 | గోకుల్ 70ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30 |

| | | |
|---|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,10.15,10.25,1.10,3.45,4.10,6.20,8.55,11.30 | జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,11.00,2.00,5.00,8.00,11.00 | సినిమాస్ - బాలానగర్ 10.00,1.00,4.00,7.00,10.00 |
| ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.30,10.30,10.50,1.25,1.40,4.25,7.15,7.30,10.20,10.35 | నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,11.00,2.00,5.00,8.00,11.00 | సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00 |
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.50,4.50,7.50,10.50 | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.00,2.00,5.00,8.00,11.00 | సినీటౌన్ - మియాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30 |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి | మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.55,4.50,7.45,10.40 | రాఘవేంద్ర - మల్కాజిగిరి 10.30,1.30,4.30,7.30,10.30 |
| | సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి |

## రేపే బ్రహ్మాండమైన విడుదల
అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును




**సుదర్శన్** 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

| | |
|---|---|
| SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30 | SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30 |
| SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15 | SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30 |
| రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | శ్రీసాయిరాం 70 - మల్కాజిగిరి 11.15,2.30,6.15,9.30 |

| | | |
|---|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,8.00,11.00,11.45,12.45,2.00,2.45,3.45,5.00,7.35,8.00,10.35,11.00 | జిఎస్ఎమ్ - మదీనగూడ 9.00,9.20,11.45,12.25,12.45,3.10,3.50,4.10,6.35,7.15,7.35,10.40,11.00 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00 |
| ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.15,9.35,10.15,12.30,12.50,3.45,4.05,7.00,7.20,10.15,10.35 | నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.20,10.00,11.40,12.45,1.25,4.10,7.00,7.35,10.30,11.00 | సినిమాస్ - బాలానగర్ 9.40,1.00,2.00,4.20,7.40,11.00 |
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.35,10.50,1.00,4.00,4.40,7.25,10.50 | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.00,10.00,12.25,1.35,3.50,6.50,7.15,10.20,10.40 | సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00 |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,9.20,10.15,12.25,12.45,3.50,4.00,4.10,7.15,7.35,10.40,11.00 | మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,11.00,1.10,4.30,5.00,7.50,11.10 | సినీటౌన్ - మియాపూర్ 9.55,1.20,4.05,7.45,11.00 |
| ఆర్.కె. - బంజారాహిల్స్ | సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి | రాఘవేంద్ర - మల్కాజిగిరి 9.55,1.20,4.05,7.45,11.00 |
| | | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.00,1.30,4.30,7.40,10.45 |
| | | మూవీటైమ్ - అమీర్‌పేట 9.00,10.00,11.00,12.15,3.30 |

## రేపే బ్రహ్మాండమైన విడుదల




| | |
|---|---|
| PRASADS ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | 11.10am |
| ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి | 10.55am |
| ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | 1.15pm |
| ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | 1.15pm |
| JP జె.పి.సినిమాస్ - చందానగర్ | 7.15pm |

| | | |
|---|---|---|
| ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఎం.పి మాల్ - కాచిగూడ | సినిమాస్ - బాలానగర్ |
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | జిఎస్ఎమ్ - మదీనగూడ | సినిమాస్ - చందానగర్ |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి | నెక్లెస్ సత్య - కవాడిగూడ | లక్ష్మీనరసింహ - మియాపూర్ |
| ఆర్.కె. - బంజారాహిల్స్ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | రాఘవేంద్ర - మల్కాజిగిరి |
| ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి |
| గలేరియా - పంజాగుట్ట | సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి | మూవీటైమ్ - అమీర్‌పేట |
| ఐకాన్ - హైటెక్‌సిటీ | మంత్రామాల్ - అత్తాపూర్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి |
| పివిఆర్ - ఎర్రమంజిల్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | టివోలి - సికింద్రాబాద్ |
| పివిఆర్ - ముసారాంబాగ్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| అట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | షా షహెన్‌షా - చింతల్ |
| ఎస్2 సోమ - మల్లాపూర్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ |
| జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి |

| | | | |
|---|---|---|---|
| ఎస్2 - వరంగల్ | అలంకార్ 70 - సూర్యాపేట్ | అశ్విని ఎ/సి - తొర్రూర్ | వెంకటేశ్వర - మంచిర్యాల |
| తిరందాజ్ - కరీంనగర్ | శ్రీనివాస ఎ/సి - జగిత్యాల | భువనేశ్వరి ఎ/సి - జడ | రంగ 70ఎంఎం - వనపర్తి |
| వేణు - నిజామాబాద్ | తిరుమల ఎ/సి - గజ్వేల్ | శ్రీనివాస 70 - నర్సాపూర్ | పరమేశ్వరి - కొత్తగూడెం |
| తిరుమల - మహబూబ్‌నగర్ | బృందావన్ 70 - ఆర్మూర్ | భవానీ 70 - కొత్తకోట | వెంకటరమణ - జడ్చర్ల |
| PVN సినిమా - నల్గొండ | నేషనల్ ఎ/సి - కల్వకుర్తి | మ్యాక్ అశోక - గోదావరిఖని | |

**NTR CINEMAS - 90301 61717**

## రేపే బ్రహ్మాండమైన విడుదల
From the Director of Dorasani




**సప్తగిరి** 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

| | |
|---|---|
| మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am | తాట్లూరి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00 |
| ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.40pm |
| సత్యం - అమీర్‌పేట్ 4.15pm | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am |
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30 | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05 | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am |
| ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm |
| ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50 | ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm |
| గలేరియా - పంజాగుట్ట 10.35,8.15 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am |
| ఐకాన్ - హైటెక్‌సిటీ 1.55,8.05 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30pm |
| పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40,10.50 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00,8.00 |
| పివిఆర్ - ముసారాంబాగ్ 11.05,4.50 | సినిమాస్ - బాలానగర్ 1.00,8.00 |
| ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 5.15pm | సినిమాస్ - చందానగర్ 1.00,8.00 |
| అట్రియమ్ - గచ్చిబౌలి 1.55,8.05 | సినీటౌన్ - మియాపూర్ 5.35pm |
| ఎస్2 సోమ - మల్లాపూర్ 5.15pm | రాఘవేంద్ర - మల్కాజిగిరి 5.35pm |
| జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45am |
| ఎం.పి మాల్ - కాచిగూడ | మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm |
| జిఎస్ఎమ్ - మదీనగూడ | ఎస్ఎల్ఎన్ - గచ్చిబౌలి 1.30pm |
| నెక్లెస్ సత్య - కవాడిగూడ | ప్రైమ్ మాల్ - సనత్‌నగర్ 4.30pm |
| అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | టివోలి - సికింద్రాబాద్ |
| మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15pm | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 9.15pm | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| మంత్రామాల్ - అత్తాపూర్ 5.10pm | షా షహెన్‌షా - చింతల్ |
| సుధా - శాలిబండ 8.00pm | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 5.00pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 10.20pm |

**GLOBAL CINEMAS LLP**

## ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల
సందీప్ కిషన్, లావణ్య త్రిపాఠి, జాకీష్రాఫ్ నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం




**సంధ్య** 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound


| | |
|---|---|
| AMB ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి | 1.15pm |
| ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | 7.20pm |
| ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | 4.30pm |
| ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | 1.25pm |
| JP జె.పి.సినిమాస్ - చందానగర్ | 7.20pm |

| | | |
|---|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఎం.పి మాల్ - కాచిగూడ | సినిమాస్ - బాలానగర్ |
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | జిఎస్ఎమ్ - మదీనగూడ | సినిమాస్ - చందానగర్ |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి | నెక్లెస్ సత్య - కవాడిగూడ | లక్ష్మీనరసింహ - మియాపూర్ |
| ఆర్.కె. - బంజారాహిల్స్ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | రాఘవేంద్ర - మల్కాజిగిరి |
| ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి |
| గలేరియా - పంజాగుట్ట | సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి | మూవీటైమ్ - అమీర్‌పేట |
| ఐకాన్ - హైటెక్‌సిటీ | మంత్రామాల్ - అత్తాపూర్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి |
| పివిఆర్ - ఎర్రమంజిల్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | టివోలి - సికింద్రాబాద్ |
| పివిఆర్ - ముసారాంబాగ్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| అట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | షా షహెన్‌షా - చింతల్ |
| ఎస్2 సోమ - మల్లాపూర్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ |
| జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి |

| | | |
|---|---|---|
| ఎస్2 - వరంగల్ | పివిఆర్ - ఆర్మూరు | ఊర్వశి ఎ/సి - గోదావరిఖని |

**SBK FILMS - 9849761038/9652052424**

## విజయవంతమైన 3వ వారం
వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న




**సంధ్య** 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

| | |
|---|---|
| లక్ష్మీకళ - మూసాపేట్ 6.15pm | మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ |
| స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 6.00pm | 11.00,2.00,6.00,9.00 |
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.20pm | సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 10.50pm |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.40pm | మంత్రామాల్ - అత్తాపూర్ 11.05pm |
| ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 7.45pm | సుధా - శాలిబండ 7.55pm |
| గలేరియా - పంజాగుట్ట 4.55pm | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.10pm |
| పివిఆర్ - ముసారాంబాగ్ 7.55pm | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.20pm |
| జిఎస్ఎమ్ - మదీనగూడ 4.30pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm |
| నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.00pm | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.45pm |
| మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.40pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 7.35pm |

**BHUVANESHWARI PICTURES**

## ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల




**సంధ్య** 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES **జగదాంబ 70 ఎంఎం ఎ/సి- ఘట్‌కేసర్**
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎంఎం - దిల్‌సుఖ్ నగర్ | అంజలి 70 ఎంఎం - సికింద్రాబాద్ | కుమార్ 70 ఎంఎం - కాచిగూడ

| | | | | | |
|---|---|---|---|---|---|
| PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ | టివోలి - సికింద్రాబాద్ |
| PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | PVR అట్రియమ్ - గచ్చిబౌలి | INOX ఎం.పి మాల్ - కాచిగూడ | సినీ ప్లానెట్ - కొంపల్లి | మిరాజ్ సినిమాస్ - చందానగర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | PVR ఎస్2 సోమ - మల్లాపూర్ | INOX జిఎస్ఎమ్ - మదీనగూడ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ | ఏషియన్ రాధిక - కాప్రా | రాఘవేంద్ర - మల్కాజిగిరి | షా షహెన్‌షా - చింతల్ |
| PVR గలేరియా - పంజాగుట్ట | సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి | INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ |
| PVR ఐకాన్ - హైటెక్‌సిటీ | మంత్రామాల్- అత్తాపూర్ | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | మూవీటైమ్ - అమీర్‌పేట | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | సుధా - శాలిబండ | AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి | జె.పి.సినిమాస్ - చందానగర్ |
| PVR పివిఆర్ - ముసారాంబాగ్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | | | |

**MYTHRI MOVIE DISTRIBUTORS LLP** మరియు మీ అభిమాన థియేటర్లలో




ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

● ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 3: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులో ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక జామా మసీదులో మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ మసూద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామ్ హింద్ మండల అధ్యక్షులు అబ్దుల్ రహీమ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ జహీర్, నాయకులు ఎండీజునైద్, తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న దృశ్యం

## వడ్‌గావ్‌లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 3: మండలంలోని వడ్‌గావ్ గ్రామంలో బుధవారం స్థానిక పోలీసులు కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై దుబ్బాక సునీల్ మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వరాఇపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఉట్నూర్, ఏప్రిల్ 3: మండలంలోని హస్నాపూర్ వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డులో బుధవారం ఉట్నూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ విస్తరణ అధికారి వినయ్‌కుమార్, సీఈవో మల్లయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం నుంచి కొనుగోలు చేపడతామని శనగలు పండించి రైతులు అధిక తేమ లేకుండా తీసుకువచ్చి విక్రయించుకోవాలన్నారు. శనగ పంట క్వింటాల్‌కు రూ.5440 నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రతీ రైతు దగ్గర ఎకరానికి సంబంధించిన ఆరు క్వింటాళ్ల 27 కిలోలు మాత్రమే తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు తమ పంటతో పాటు మార్కెట్‌కు వచ్చేటప్పుడు పట్టాదార్ పాస్‌పుస్తకం ఆధార్‌కార్డు బ్యాంకు అకౌంట్ జిరాక్స్ కాపీలు తీసుకొని రావాలన్నారు. అవకాశాన్ని ఉట్నూర్ మండల రైతులు మాత్రమే ఉపయోగించుకోవాలని కోరారు.

## '6వలోగా ఎంపికను పూర్తి చేయాలి'

జైనథ్, ఏప్రిల్ 3: మండలంలోని ఆయా గ్రామాల్లో గల ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో గల విద్యార్థులకు సిబ్బందికి అవసరమయ్యే పనులను ఈనెల 6వ తేదీలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని జైనథ్ ఎంపీడీవో రవీంద్రనాథ్ అన్నారు. బుధవారం జైనథ్ మండలంలోని బెల్లూరి, బెల్గావ్, కాప్రీ, కరంజి, బెల్లూరిగూడ, తదితర గ్రామాల్లో గల పాఠశాలలను సందర్శించి పనుల ఎంపిక ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవీంద్రనాథ్ మాట్లాడుతూ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గ్రామ ఐక్య సంఘాలు అధ్యక్షుడు మౌలిక వసతులతో తీర్మానాలతో ఈనెల ఆరవ తేదీన మండల పరిషత్ కార్యాలయానికి హాజరు కావాలన్నారు. జైనథ్ మండల విద్యాధికారి శ్రీనివాస్, ఐకేపీ ఏపీఎం నాగుల భగవండ్లు, పీఆర్‌జేఈ ప్రభాకర్‌లతో పాటు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు వీవో అధ్యక్షుడు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

# తునికి ఆకు కూలీల ఇక్కట్లు!

● అభయారణ్యంలో కొమ్మకొట్టడం నిలిపి వేసిన ప్రభుత్వం ● ఉపాధి కోల్పోయిన తునికి ఆకు కూలీలు

ఉట్నూర్, ఏప్రిల్ 3: కవ్వాల్ టైగర్‌జోన్ ఏర్పాటుతో తునికి ఆకు కూలీలకు ఆగచాట్లు మిగిలాయి. గత కొన్ని సంవత్సరాలుగా పులుల అభయారణ్యం కోసం ప్రభుత్వం టైగర్‌జోన్ ఏర్పాటు చేయడంతో తునికి ఆకు సేకరణ పూర్తిగా నిలిపి వేశారు. ఆదివాసీ గిరిజన గ్రామాలకు చెందిన తునికాకు సేకరణ కూలీలు 45రోజుల పాటు వేసవిలో తునికాకు సేకరించి ఉపాధి పొందేవారు. టైగర్‌జోన్ ఏర్పాటు పుణ్యమా అని జంతువులు, వన్య ప్రాణుల రక్షణ కోసం అభయారణ్యంలోకి ఎవరు ప్రవేశించకుండా ఉండడానికి ప్రభుత్వం టైగర్‌జోన్ ప్రాంతంలో తునికాకు సేకరణ రద్దు చేసింది. ఫలితంగా బీర్సాయిపేట, ఉడుంపూర్, కడెం, ఖానాపూర్ తదితర ప్రాంతాలలో టైగర్‌జోన్ పేరుతో ఆకు సేకరణ నిలిచి పోవడంతో ఉట్నూర్ మండలంలోని దంతనపల్లి, తాటిగూడ, చెరువుగూడ, బలాన్పూర్, హీరాపూర్, తేజాపూర్, బీర్సాయిపేట, ధర్మాజీపేట్, కోలాంగూడ, నాగోబాగూడ, కొత్తగూడ, దొంగచింత, సోనాపూర్, కుమ్మరికుంట తదితర ప్రాంతాల ప్రజలు ఉపాధి కోల్పోయామని విచారం వ్యక్తం చేస్తున్నారు. పులులను పెంచడానికి తమ ఉపాధి విఘాతం కలిగించడం సరైంది కాదని గిరిజనులు అంటున్నారు. అడవులను నమ్ముకొని అటవి ఉత్పత్తుల సేకరణతో ఉపాధి లభించేదని గిరిజనులు పేర్కొంటున్నారు. బీరుసాయిపేట అటవి పరిధిలో తునికాకు చిగురిస్తున్నప్పటికి అటవి అధికారులు సేకరణను అడ్డుకుంటుండడంతో సేకరించ లేక పోతున్నామని ఆదివాసులు అంటున్నారు.

● నిలిచిపోయిన కొమ్మ కొట్టడం ( ప్రూనింగ్ )

వేసవి కాలంలో తునికాకు బాగా పెరగడానికి అటవి శాఖ అధికారులు ముందస్తుగా ప్రూనింగ్ (కొమ్మకొట్టడం) చర్యలు చేపట్టడానికి ప్రభుత్వం నిధులు కేటాయించేది. టైగర్‌జోన్‌లో తునికాకు సేకరణ నిలిపి వేయడంతో ప్రూనింగ్ నిధులు కూడా నిలిపి వేసింది. కొమ్మకొట్టడం ద్వారా కొత్త చిగురు వచ్చి తునికాకు బాగా వస్తుందన్న ఉద్దేశంతో అటవి శాఖ అధికారులు ప్రూనింగ్ చేసే వారు. దీంతో తునికి ఆకు బాగా చిగురించేది. ప్రస్తుతం ప్రభుత్వం ప్రూనింగ్ నిధులను నిలిపివేయడంతో అడవుల సంరక్షణ కోసం రోడ్డు వైపు ప్రాంతాలలో మాత్రం అడవులు దగ్ధం కాకుండా ఉండడానికి ఫైర్‌లైన్ చర్యలు చేపడుతున్నారు.

● కొన్ని ప్రాంతాలకే కల్లాల ఏర్పాటు

గత సంవత్సరం నార్నూర్ మండలంలోని కొన్ని ప్రాంతాలలో 10 కల్లాలు ఏర్పాటు చేసే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం టెండర్ నిర్వహించిన తునికాకు కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. ఫలితంగా పది కల్లాలు ఏర్పాటు చేయక పోవడం వలన నార్నూర్, గాదిగూడ మండలాల్లోని తునికి ఆకు సేకరణ కూలీలు నష్టపోయారు. ఉట్నూర్ అటవీ రేంజ్ పరిధిలోని ఉట్నూర్ మండలంలోని మత్తడిగూడ, గంగాపూర్, కొమ్ముగూడెం, ప్రాంతాలలో మాత్రమే ఆకు సేకరణ జరిగింది. తునికాకు 50 ఆకుల కట్ట రూ.3కు కొనుగోలు చేయడంతో సుమారు పది లక్షల కట్టల ఆకు సేకరణ జరిగినట్లు అటవీ శాఖాధికారులు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వేసవిలో 45 రోజుల పాటు తునికి ఆకు సేకరణ ద్వారా ఉపాధి కలిగించే ఏర్పాట్లు చేయాలని గిరిజనులు కోరుతున్నారు.



భీర్సాయిపేట్ అడవుల్లో చిగురిస్తున్న తునికి ఆకు

# కూలీలకు పని కల్పించకుంటే ఇంటికే..

● రివ్యూ సమావేశంలో డీఆర్డీఏ పీడీ సాయన్న ● ఉపాధి హామీ కూలీల సంఖ్య తక్కువగా ఉండడంతో సిబ్బందిపై ఆగ్రహం

తలమడుగు, ఏప్రిల్ 3: వేసవి కాలంలో గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకంలో జాబ్‌కార్డు ఉన్న కూలీలందరికి ఉపాధి హామీ సిబ్బంది పనులు కల్పించకుంటే ఇంటికి పంపిచండం జరుగుతుందని డీఆర్డీఏ పీడీ సాయన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో దాదాపు పదివేల మందికి జాబ్‌కార్డు ఉన్నప్పటికి ఉపాధి హామీ పనులకు తక్కువ మంది వస్తున్నారని సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేవారు. ప్రతి గ్రామ పంచాయతీలో వందలాది మందికి జాబ్‌కార్డు ఉండగా కేవలం 30 శాతం మంది పనులకు వస్తున్నారన్నారు. ఉపాధి హామీ పనుల పై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించడంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కొన్ని గ్రామాల్లో ఉపాధి హామీ సిబ్బంది వారి వారి బంధువుల పేర్లు రాసుకొని నిధులను దుర్వినియోగం చేస్తున్నార అనంతరం పంచాయతీ వారీగా రివ్యూ మీటింగ్ తీసుకొని కూలీల సంఖ్య ఎంత మంది పనికి వస్తున్నారు. గ్రామాలు ఇలాంటి పనులు చేపడుతున్నారు వాటి వివరాలను పంచాయతీ సెక్రటరీ ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్లతో సమాచారం అండిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో కూలీలకు 100శాతం పనులు కల్పించాలని సూచించారు. లేనిపక్షంలో సిబ్బంది పై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా పంచాయతీ సెక్రటరీలు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా ఉపాధి హామీ కూలీలు ఉదయం పూటనే పనులకు వెళ్లాలని కోరారు. పని ప్రదేశంలో కూలీలకు మౌలిక వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ఇందులో ఎంపీడీఓ శేఖర్, ఎంపీఓ వినోద్, ఏపీఓ మేఘమాల, పంచాయతీ సెక్రటరీలు ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్డీఏ పీడీ సాయన్న



ఉపాధి హామీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ..



రిమ్స్‌లోని ఓపీ బ్లాక్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

## 'జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి'

ఆదిలాబాద్ అర్బన్, ఏప్రిల్ 3: రిమ్స్‌లో కాంట్రాక్ట్ పద్ధతిన పని చేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ డిమాండ్ చేశారు. చిన్నచిన్న కారణాలు చూపుతూ ఏళ్లుగా పని చేస్తున్న వారిని తొలగించడాన్ని నిరసిస్తూ బుధవారం ఆందోళన చేపట్టారు. రిమ్స్‌లోని ఐపీ బ్లాక్ ఎదుట విధులు బహిష్కరించి గంట పాటు సీఐటీయూ అనుబంధ తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ రిమ్స్‌లో కృష్ణ ఏజెన్సీ నిర్వాహకులు కార్మికులకు అన్యాయం చేస్తున్నారన్నారు. జీవో 60 ప్రకారం రూ.15వేల 600 ఇవ్వాల్సి ఉండగా.. కేవలం రూ.11వేలు మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. ఈపీఎఫ్‌లో దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై రిమ్స్ అధికారులకు విన్నవించినా.. ఎలాంటి ఫలితం లేకుండా పోయిందన్నారు. అదేవిధంగా చిన్నచిన్న కారణాలతో తొలగించిన వారిని తిరిగి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కానిపక్షంలో సమ్మె చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న, తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నవీన్, రిమ్స్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవిదాస్, అక్రమ్, పోచన్న, సుమన్‌తాయి, రమేష్, అరుణ్, ఖలీల్, సరోజ, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తెలంగాణలో చోటు లేదు

నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 3 : బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తెలం గాణలో చోటు లేదని నిర్మల్ డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు అన్నారు. గంజాల్ గ్రామ ఉపసర్పంచ్ ముత్తన్న ఆధ్వర్యంలో సోన్ మండల ప్రజా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఫక్రుద్దీన్ నేతృత్వంలో పెద్ద ఎత్తున బీజేపీ పార్టీకి రాజీనామా చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కేఎస్ఆర్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి శ్రీహరిరావు పార్టీ కండువాలు కప్పి హస్తం పార్టీలోకి స్వాగతించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయడంతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి దేశంలో రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన గంజాల్ గ్రామ నాయకులు



కంచె ఏర్పాటు చేస్తున్న గోండుగూడ ఆదివాసీలు

## ఇంద్రాయి ఆలయం చుట్టూ కంచె ఏర్పాటు

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 3: ఆదివాసీల ఆరాధ్యదైవం మండల కేంద్రంలోని ఇంద్రాయి ఆలయం చుట్టూ బుధవారం గోండుగూడ ఆదివాసీలు కంచే ఏర్పాటు చేశారు. త్వరలో ఇంద్రాయి ఆలయంలో నిర్వహించే చైత్ర మాసం పూజలకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి ఆదివాసీలు అధిక సంఖ్యలో తరలి రానుండటంతో పూజలకు ఆటంకం కలుగకుండా ఆలయానికి సంబంధించిన, గతంలో రెవెన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేసి ఇచ్చిన స్థలంలో కంచే ఏర్పాటు చేసినట్లు ఆలయ పూజారి చహాకటి సూర్యారావు తెలిపారు. కాగా కంచే ఏర్పాటు చేయడం ద్వారా తమకు దారి లేదని, రాకపోకలు ఎట్ల సాగించాలని కాలనీ వాసులు గాయక్‌వాడ్ దిలిప్, గాయక్‌వాడ్ రాజు, దిననాథ్‌లు మేజర్ గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆలయ కమిటీ పెద్దలతో మాట్లాడి దారి ఇవ్వడానికి కృషి చేస్తామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నచ్చచెప్పారు.

## అధైర్యపడకండి.. అండగా ఉంటా : ఎమ్మెల్యే

తలమడుగు, ఏప్రిల్ 3: బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం బలగమని ఎవరూ అధైర్య పడవద్దని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని సుంకిడి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త తన గెలుపు కోసం రాత్రి బావులు ఎంతో కష్టపడ్డారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి తనకు కార్యకర్తలే బలమని బలగమని ఆయన కొనియాడారు. పార్టీలో పాత నీరు పోతుంటది కొత్తనీరు వస్తుందన్నారు. పార్టీ కోసం కష్టపడే ఖచ్చితంగా గుర్తింపు లభిస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఇందులో మండల కన్వీనర్ తోట వెంకటేశ్, పార్టీ జిల్లా నాయకులు కేదరేశ్వర్‌రెడ్డి, అభిరామిరెడ్డి, తోట అశోక్, బరంపూర్ ఎంపీటీసీ రంజిత్‌రెడ్డి, రమాకాంత్, కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**తాంసి:** కార్యకర్తల అభివృద్ధి కోసం తన ఆస్తులను అమ్మి అయినా వారిని పోషిస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని పొన్నారి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని 10ఏళ్ల పాటు పాలించిన కేసీఆర్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రతి గ్రామాన్ని తమ నిధులతో ప్రత్యేక అబివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఏ ఒక్క గ్రామంలో కూడా తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు.

## వేర్వేరుచోట్ల చలివేంద్రాల ఏర్పాటు

నేరడిగొండ, ఏప్రిల్ 3: మండల కేంద్రంలో సామాజిక కార్యకర్త సాబ్లె సంతోష్‌సింగ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తెలంగాణ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాంజాదవ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సాబ్లె సంతోష్‌సింగ్ సమాజ సేవలో ఎళ్లప్పుడు ముందుంటారని, ప్రతీ సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.

**తాంసి:** మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో బుధవారం చలివేంద్రాన్ని ఎంపీడీవో గడ్డం మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందు కోసం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీలో కూడా ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సంబంధిత కార్యదర్శులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గంగన్న, హరితారాణి, ఉశన్న, సుభాష్, తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలి

● డీఆర్‌డీవో విజయలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీవో విజయలక్ష్మి

ముథోల్, ఏప్రిల్ 3 : ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీల సంఖ్య పెంచాలని డీఆర్‌డీవో విజయలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని మండలాభివృద్ధి కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఉపాధి హామీ సిబ్బంది సమన్వయంతో వెళ్తేనే ఫలితాలు బాగుంటాయన్నారు. కూలీలకు రోజు కూలీ రూ. 300లు పెరిగిన దృష్ట్యా కూలీలు అధికసంఖ్యలో హాజరయ్యేటట్టు అవగాహన కల్పించాలని సూచించారు. కూలీలకు పనిచేసిన కొలతల ప్రకారం కూలీ చెల్లించాలన్నారు. నర్సరీల్లో పెరుగుతున్న మొక్కలకు నీరు పట్టి కాపాడాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నాయని కూలీలకు కనీస వసతులు కల్పించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండలు మెండుగా ఉన్నందున ఉదయం వేళలో కూలీలు ఉపాధి హామీ పనులకు వచ్చేలా చూడాలన్నారు. విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శిరీష, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులున్నారు.

# 'రైతులకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్'

భైంసా , ఏప్రిల్ 3 : అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా అన్యాయం చేస్తుందని బీఆర్ఎస్ ముథోల్ నియోజక వర్గ సమన్వయ కమిటీ సభ్యులు రమాదేవి, లోలం శ్యాంసుందర్, డా. కిరణ్ కొమ్రెవార్, విలాస్‌గాదేవార్‌లు అన్నారు. బుధవారం పట్టణంలోని రమాదేవి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత ఎన్నికల మేనిఫేస్టోలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలన్నింటిని అమలు చేస్తామని చెప్పి వంద రోజులు గడుస్తున్న హామీలను నెరవేర్చక పోవడం సిగ్గు చేటన్నారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులతో పాటు రెండు లక్షల రుణమాఫీ ఇవ్వలేదన్నారు. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వెల్లడించారు. క్వింటాలు వరికి రూ. 500లు బోనస్ ఇస్తామని చెప్పి నేటికి ఇవ్వలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. రైతులకు అండగా నిలిచేందుకు ఈ నెల 6వ తేదిన భైంసాలోని ఐబీ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు

## ఎన్నికల నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలి : నిర్మల్ ఆర్డీవో రత్నకళ్యాణి

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 3 : వచ్చే నెల జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో రత్నకళ్యాణి సూచించారు. బుధవారం ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమానికి హాజరై సూచనలు చేశారు. ఈవీఎంల పనితీరుపై శిక్షణలో పూర్తి అవగాహన రావాలన్నారు. వివిధ ఫారంలను నింపడం, ఎన్నికల సామాగ్రి తనిఖీ, మాక్ పోలింగ్ నిర్వహణపై సూచనలు ఇచ్చారు. ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం వ్యవహరించాలన్నారు. శిక్షణలో ఎమ్మార్వోలు రాజు, శ్రీదేవి, జానకి, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

# కమీషన్ల కలవరం




- షాదీ ముబారక్ పథకంలో కూడా..
- విచారణల కోసం జిల్లా వ్యాప్తంగా పర్సెంటేజీల వసూళ్లు
- కొంతమంది రెవెన్యూశాఖ అధికారులపై ఆరోపణలు
- సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన బాధితులు

నిర్మల్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో అమలవుతున్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కమీషన్ల వలలో చిక్కుకుంటున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొంతమంది రెవెన్యూ అధికారులు, సిబ్బంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కోసం దరఖాస్తు చేసుకునే వారి నుంచి పెద్దమొత్తంలో కమీషన్‌లు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. విచారణల కోసం దరఖాస్తుల దారుల నుంచి సదరు అధికారులు ఈ మూమూళ్లు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. కమీషన్‌లు ఇవ్వని దరఖాస్తుదారులకు నిబంధనల కొర్రీలు పెడుతూ వారి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచుతున్నారన్న విమర్శలున్నాయి. ఫీల్డ్ ఎంక్వయిరీ పేరిట వీరు విచారణలు జరపాల్సి ఉన్నప్పటికీ చేతులు తడిపే వారికి మాత్రం ఎలాంటి విచారణలు జరపకుండానే వారి దరఖాస్తులను అప్రూవల్ చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన నిర్మల్ పట్టణంలో ఈ తతంగం గత కొంతకాలం నుంచి యథేచ్ఛగా సాగుతోందని అంటున్నారు. నిర్మల్ టౌన్‌లో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారుల ఎంపికపై విచారణ జరిపే సదరు అధికారిపై పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. ఈ అధికారి తీరుపై ఇటీవలే కొంతమంది ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డికి స్వయంగా ఫిర్యాదు చేసినట్లు చెబుతున్నారు. దీంతో పాటు గతంలో ఉన్న కలెక్టర్‌కు సైతం వీరు ఫిర్యాదు చేసినట్లు పేర్కొంటున్నారు. అయితే అప్పటి కలెక్టర్ సదరు అధికారి తీరుపై విచారణ జరిపేందుకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇప్పటి వరకు ఆ అధికారిపై ఎలాంటి విచారణ మొదలుకాలేదని అంటున్నారు. అయితే కొంతమంది ప్రస్తుత జిల్లా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారంటున్నారు. వీటితో పాటు గతంలో బీ.సీ బంధుతో పాటు తదితర సంక్షేమ పథకాలకు సంబంధించి ఎంపిక ప్రక్రియలో కూడా కొంతమంది అధికారులపై ఆరోపణలున్నాయి. ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయిలో ఎలాంటి విచారణలు చేయకుండానే రాజకీయ ఒత్తిళ్లు, కమీషన్‌లకు తలొగ్గి లబ్ధిదారులను ఎంపిక చేశారని అంటున్నారు. అయితే ఈ వ్యవహారం కారణంగా అర్హులైన లబ్ధిదారులకు పెద్దఎత్తున అన్యాయం జరిగిందని చెబుతున్నారు. వీటితో పాటు గతంలో కూడా దళిత బస్తీ, దళితబంధు లాంటి పథకాల కింద లబ్ధిదారుల ఎంపిక విషయంలో కూడా ఆరోపణలున్నాయి. అప్పటి అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు రెవెన్యూ వ్యవస్థను తమ గుప్పిట్లో పెట్టుకొని సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్న విమర్శలున్నాయి. రాజకీయ అండదండలతో కొంతమంది అధికారులు సైతం నిబంధనలను తుంగలో తొక్కి అర్హులకు అన్యాయం చేశారంటున్నారు.

### విచారణలో తిరకాసులు

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి దరఖాస్తులు చేసుకున్న వారి విషయంలో విచారణల పేరిట తీవ్రమైన జాప్యం జరుగుతోందని అంటున్నారు. చేతులు తడిపితేనే ఈ విచారణలు సజావుగా సాగుతాయని లేదంటే నిబంధనల పేరిట తిరకాసులు సృష్టిస్తున్నారన్న విమర్శలున్నాయి. అమాయకులైన లబ్ధిదారులు ఈ పథకాల కోసం దరఖాస్తులు చేసుకునేందుకు నానా తంటాలు పడుతుండగా సంబంధిత అధికారులు విచారణల పేరిట వారిని కమీషన్‌ల కోసం వేధిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా జిల్లాకేంద్రమైన నిర్మల్ పట్టణంలో ఈ వ్యవహారంపై పెద్దఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. అమాయకులైన దరఖాస్తుదారులు అవగాహన రాహిత్యం కారణంగా ఆఫీసులు చుట్టూ తిరుగుతూ అలిసిపోతున్నారంటున్నారు. అయితే కొర్రీలు పెట్టే అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసేందుకోసం చాలా మంది వెనకడుగు వేస్తుండడం ఈ అవకతవకలకు ఆస్కారం లభిస్తోందంటున్నారు.

### ఎమ్మెల్యే దృష్టికి అక్రమాల వ్యవహారం

కాగా నిర్మల్ నియోజకవర్గంలో జరిగిన అవినీతి అక్రమాలపై స్థానిక ఎమ్మెల్యే ఏలేటీ మహేశ్వర్‌రెడ్డి మొదటి నుంచి కఠినంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆరోపణలున్న పలు అంశాలపై ఆయన బహిరంగంగా గళమెత్తడమే కాకుండా ఆందోళనలకు సైతం దిగారు. ఈ నేపథ్యంలోనే సంక్షేమ పథకాల అమలులో అవకతవకలు జరగకుండా చూడాలంటూ ఆయన ఇప్పటికే అధికారులకు సూచించారు. అయితే ఇటీవలే కొంతమంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తుదారులు ఓ రెవెన్యూ అధికారి తీరుపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. వీరితో పాటు నియోజకవర్గంలోని మరికొంతమంది బాధితులు సైతం ఈ వ్యవహారంపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొంటున్నారు. అయితే ఎమ్మెల్యే ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని జిల్లా కలెక్టర్‌కు నేరుగా ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొంటున్నారు.

### అమాయకుల అవగాహన రాహిత్యమే ఆసరాగా..

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌తో పాటు మరికొన్ని సంక్షేమ పథకాల ఎంపికలో సంబంధిత కొంతమంది అధికారులు నిబంధనలను అతిక్రమిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దరఖాస్తుదారుల అమాయకత్వం వారి అవగాహన రాహిత్యాన్ని ఆసరాగా చేసుకుంటున్న సదరు ఓ అధికారి వారి నుంచి పెద్దమొత్తంలో కమిషన్‌లు డిమాండ్ చేస్తున్నట్లు చెబుతున్నారు. లక్ష రూపాయలకు రూ. 20 నుంచి రూ. 30వేల వరకు డిమాండ్ చేస్తున్నట్లు కొంతమంది బాధితులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇక్కడి కొంతమంది అధికారుల వ్యవహారంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేనట్లయితే ఒకరిద్దరు అధికారుల నిర్వాహకం కారణంగా సంబంధిత శాఖ పని తీరుపై ప్రభావం చూపవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## వైభవంగా మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కుభీర్, ఏప్రిల్ 3 : మండల కేంద్రంలోని గణేష్‌నగర్ నయాబాది కాలనీలో బుధవారం మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతియజ్ఞం, కలశపూజ, గణపతి పూజలు నిర్వహించి మైసమ్మ విగ్రహాన్ని వేదమంత్రాలతో ప్రతిష్ఠాపన చేశారు. మహిళలు మంగళ హారతులతో ఆలయానికి చేరుకొని ప్రత్యేకపూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోడిగాం సాయినాథ్, సూది రాజన్న, డా. గణపతి, వడ్ల శంకర్ తదితరులున్నారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



కీర్తన చేస్తున్న కిషోర్‌మహారాజ్ అలందికర్

తానూర్, ఏప్రిల్ 3 : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని కిషోర్ మహారాజ్ అలందికర్ అన్నారు. బుధవారం తానూర్ మండలంలోని కోలూర్ గ్రామ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో గతవారం రోజులుగా కొనసాగుతున్న అఖండ హరినామ సప్తాహం బుధవారం అంగరంగ వైభవంగా ముగిసింది. ఈ వేడుకల్లో కిశోర్‌మహారాజ్ అలందికర్ పాల్గొని కీర్తనం చేశారు. మానసిక ప్రశాంతత ఆధ్యాత్మికతతోనే సాధ్యం అవుతుందని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతతను పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మహాఅన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సప్తాహ నిర్వాహకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలున్నారు.

## విగ్రహ ప్రతిష్ఠాపనకు హాజరైన డీసీసీ చీఫ్



కమిటీ సభ్యులతో శ్రీహరిరావు

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 3 : నిర్మల్ పట్టణంలోని డాక్టర్ లైన్‌లో నిర్వహిస్తున్న నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కే. శ్రీహరిరావు బుధవారం పాల్గొన్నారు. పోచమ్మ తల్లికి ప్రత్యేకపూజలు చేశారు. ప్రజలపై అమ్మ అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించారు. కత్తి నరేందర్, సురేష్, ఆనంద్, మౌర్య, ప్రవీణ్, కొంతం గణేష్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలి




ఢిల్లీ విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 3 : ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్, శ్రీగ్రీన్ వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకాలపై జరిగే అనర్థాలపై జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలో ఢిల్లీ నుండి విచ్చేసిన విద్యార్థులతో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్లాస్టిక్‌తో పర్యావరణానికి పెనుముప్పు వాటిల్లే ప్రమాదముందని, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని కోరారు. పట్టణంలోని కమర్షియల్ షాపింగ్ మాల్స్, వ్యాపారస్తులకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, దారంతో చేసినవి, సంచి వంటివి ఉపయోగించాలని కోరారు. గత ఐదు రోజులుగా జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో ప్లాస్టిక్ వాడకాలపై జరిగే అనర్థాల గూర్చి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. కమిషనర్ సీవీఎస్ రాజు, టీపీఎస్ నవీన్, టీపీవో సుమలత, సానిటరీ ఇన్స్‌పెక్టర్ దేవిదాస్, కౌన్సిలర్లు, తదితరులు ఉన్నారు.

## రైతాంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం : బీజేపీ



మాట్లాడుతున్న రాంనాథ్

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 3 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వంద రోజులు దాటినా రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తోందని బీజేపీ రాష్ట్ర నాయకుడు రావుల రాంనాథ్ ఆరోపించారు. బుధవారం అయన సోన్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రైతులకు నష్టపరిహారం చెల్లించడం లేదన్నారు. రైతులను మోసం చేస్తోందని విమర్శించారు. 25 వేలు నష్ట పరిహారం, ఎకరాకు 15 రైతులకు, 12 వేలు కౌలు రైతులకు చెల్లిచాలని డిమాండ్ చేశారు. బీజేపీ రైతుల పక్షాన ఈ నెల 5న జిల్లా కేంద్రంలో రైతు సత్యాగ్రహాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. నాయకులు మార గంగారెడ్డి, సంతోష్, సుంకరి ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో లాభార్థి సంపర్క్ అభియాన్

ఖానాపూర్, ఏప్రిల్ 3 : మండల కేంద్రంలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో లాభార్థి సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో సెల్ఫీ దిగి మిస్ కాల్ ఇప్పించి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్, ప్రధాన కార్యదర్శులు దాసరి శ్రీనివాస్, కొండవేని రమేష్, బూత్ అధ్యక్షులు కొండవేని సంతోష్, ఆడెపు రంజిత్, తదితరులున్నారు.

## ఎన్నికల శిక్షణకు 408 మంది సిబ్బంది హాజరు

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 3 : నిర్మల్ జిల్లాలో బుధవారం నిర్వహించిన ఎన్నికల శిక్షణకు 408 మంది సిబ్బంది హాజరయ్యారు. 44 మంది గైర్హాజరయ్యారు. ఈ మేరకు నిర్మల్ అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారికి నివేదిక పంపించారు.

# మొదటిదశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం యంత్రాల మొదటిదశ ర్యాండమైజేషన్ ప్రక్రియ సమావేశంలో కలెక్టర్




ధాన్యం కొనుగోళ్లపై సూచనలు ఇస్తున్న కలెక్టర్

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 3 : రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటిదశ ఈవీఎం, వీవీప్యాట్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌తో కలిసి ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం యంత్రాల మొదటిదశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామని తెలిపారు. జిల్లాలోని నిర్మల్, ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాలకు ఆన్‌లైన్ ద్వారా ఈవీఎం యంత్రాలను కేటాయించడం జరిగిందన్నారు. నిర్మల్ నియోజకవర్గం పరిధిలో 382 కంట్రోల్ యూనిట్లు, 382 బ్యాలెట్ యూనిట్లు, 413 వీవీ ప్యాట్లు కేటాయించగా, ఖానాపూర్ నియోజకవర్గానికి 385 కంట్రోల్ యూనిట్లు, 385 బ్యాలెట్ యూనిట్లు, 415 వీవీ ప్యాట్‌లను అలాగే ముథోల్ నియోజకవర్గంలో కంట్రోల్ యూనిట్లు 388, బ్యాలెట్ యూనిట్లు 388, 419 వీవీ ప్యాట్‌లను ఆన్‌లైన్ విధానం ద్వారా ర్యాండమైజేషన్ నిర్వహించి కేటాయించడం జరిగిందన్నారు. మొదటిదశ ర్యాండమైజేషన్‌కు సంబంధించిన రిపోర్టు కాపీలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలు, ప్రతినిధులు ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పనిసరి పాటించాలన్నారు. ప్రచారానికి, ర్యాలీలు, సభలు, సమావేశాలకు సువిధ యాప్ ద్వారా అనుమతులు పొందాలని తెలిపారు. నిబంధనలను పాటిస్తూ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, డీఈఎం నదీమ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

**నిర్మల్ కల్చరల్** : నిర్మల్ జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. బుధవారం ఆయన ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ... 125 కేంద్రాల్లో గురువారం నుండి కొనుగోళ్లు ప్రారంభించాలని ఆదేశించారు. తేమ శాతం 17లోపు ఉండాలన్నారు. కేంద్రాల వద్ద నీటి సౌకర్యం, టెంట్లు, తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. రైతులు కేంద్రాలకు ఆధార్ కార్డు, బ్యాంకు, పట్టాపాస్ పుస్తకం తీసుకురావాలన్నారు. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఆర్డీవో విజయలక్ష్మి, పౌర సరఫరా అధికారులు శ్రీకళ, నందిత, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, మహిళా సంఘాలు పాల్గొన్నాయి.

# పోలీసుస్టేషన్‌లలో సైబర్ వారియర్స్ ఏర్పాటు

నేరాలు తగ్గించడానికే : ఎస్పీ



సిమ్‌కార్డులు అందజేస్తున్న ఎస్పీ

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 3 : జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్‌లలో సైబర్ నేరాలు తగ్గించడానికి ప్రత్యేకంగా సైబర్ వారియర్స్‌ను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. బుధవారం సైబర్ వారియర్స్‌కు ఫోన్లు, సిమ్ కార్డులను పంపిణీ చేశారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, అదనపు డీజీపీ షికా గోయల్ ఆదేశాల మేరకు సైబర్ వారియర్స్‌ను ఏర్పాటు చేసి ఫోన్లు అందించామన్నారు. సైబర్ నేరాలకు గురైన వ్యక్తులు 1930 నంబర్‌కు కాల్ చేసి గాని ఎన్సీఆర్ పోర్టల్ ద్వారా గాని ఫిర్యాదు చేసుకోవాలన్నారు. స్టేటస్ కూడా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు సైబర్ వారియర్స్ సేవలు ఉపయోగించుకోవాలన్నారు. నిర్మల్ సైబర్ సెల్ ఇన్‌చార్జి డీఎస్పీ శివ భాస్కర్, ఇన్స్‌పెక్టర్ వెంకట రమణ, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

# ప్రజలను చైతన్య పరచడానికే ప్లాగ్‌మార్చ్



దిమ్మదుర్తిలో పోలీసు కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

మామడ, ఏప్రిల్ 3 : ఎన్నికల నేపథ్యంలో ప్రజలను చైతన్య పరచడానికే పోలీసుల ఆధ్వర్యంలో ప్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్నట్లు నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి తెలిపారు. బుధవారం మామడ మండలంలోని నల్దుర్తి, వెంకటాపూర్ తండా, దిమ్మదుర్తి, మామడ మండల కేంద్రంలో ప్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలీసు కేంద్ర ఆర్మీ బలగాలను ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిందని, మద్యం, డబ్బు అక్రమ రవాణా అరికట్టడానికి గ్రామాల్లో ముమ్మరంగా తనిఖీలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సోన్ సీఐ నవీన్‌కుమార్, ఎస్సైలు సంజీవ్, శ్రీకాంత్, రవీందర్ పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

### ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి



అంబకంటిలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేస్తున్న సంఘం నాయకులు

కుంటాల, ఏప్రిల్, 3 : కుంటాల మండలంలోని అంబకంటి గ్రామంలో బుధవారం దొడ్డి కొమురయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి పలువురు ఆయ ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మ్యాదరి పోతన్న, కునేరు పోతన్న, రవీందర్, శ్రీనివాస్, భోజన్న, మల్లేష్ తదితరులు ఉన్నారు.

### శివాజీ అడుగుజాడల్లో నడవాలి



శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

కుంటాల, ఏప్రిల్, 3 : చత్రపతి శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కుంటాల శాంతినికతేన్ పాఠశాల ప్రిన్సిపల్ సంతోష్ అన్నారు. ప్రతి విద్యార్థి శివాజీ మహారాజ్ నుంచి ఎంతో కొంత నేర్చుకోవాలని, పదరేళ్ల వయస్సులోనే స్వరాజ్యం స్థాపించాలని సంకల్పించిన వ్యక్తి శివాజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### నల్లపోచమ్మను దర్శించుకున్న మాజీ మంత్రి ఐకే రెడ్డి



ఐకే రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 3 : నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా బుధవారం డాక్టర్స్ లైన్‌లోని ఆలయంలో పోచమ్మను దర్శించుకున్నారు. అమ్మవారి కరుణా కటాక్షాలుండాలని ప్రార్థించారు. ఆలయ కమిటీ ఆయనను సన్మానించారు. నాయకులు మంత్రి వెంట ఉన్నారు.